Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 78 | హైదరాబాద్ | 10 మంగళవారం డిసెంబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-






## ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా

# తెలంగాణ తల్లి

- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు..ం మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

# పార్లమెంట్ ఎదుట ఎంపీల ఆందోళన

## అదానీ ఫొటోలతో రాహుల్ నిరసన



**న్యూఢిల్లీ, డిసెంబర్9 (తెలంగాణ వీణ) :**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అదానీ వ్యవహారంపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఎంపీలంతా నిరసనకు దిగారు. ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అయితే, ఈ నిరసనలకు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు హాజరుకాలేదు. కాగా, కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. ముఖ్యంగా శివసేన (యూబీటీ), టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీలు శనివారం మమత చేసిన ప్రకటనపై స్పందించాయి. పరోక్షంగా ఆమెకు మద్దతు తెలిపి, కూటమిలో నాయకత్వ మార్పు చేపట్టాలన్న సంకేతాలు ఇచ్చాయి. దానికి తోడు ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో కూటమి పరాజయం, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఒకే అంశం(అదానీ అవినీతి)పై కాంగ్రెస్ కేంద్రాన్ని నిలదీయడం, అధికార పార్టీ సభను వాయిదా వేయడం తదితర అంశాలు కూటమిలోని మిగతా పార్టీలకు ఏమాత్రం రుచించడం లేదు. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్‌ను తప్పించాలని కొన్ని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.

## రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన

# అవసరం లేదు

2

- బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలు
- విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులు ఊరుకుంటారా?
- కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా బెంగాల్ కట్టుబడి ఉంది
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ



## మూడ్రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన



**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో పర్యటించనున్నారు. డిసెంబర్ 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మొదట వ్యక్తిగత పనుల నిమిత్తం రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్ళనున్నారు. ఆ తర్వాత రెండు రోజులు ఢిల్లీలో పర్యటిస్తారు. ఢిల్లీలో తెలంగాణకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతోనూ ఆయన సమావేశమవుతారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఢిల్లీ పెద్దలతో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీ వరకు వాయిదా పడ్డాయి ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా ముఖ్యమంత్రితో ఢిల్లీకి వెళ్లే అవకాశముంది.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ఎంత మందిని కనాలో కూడా మీరే నిర్ణయిస్తారా?

ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం? నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణ త్వం? నరజాతి చరిత్ర సమస్తం రణరక్త ప్రవాహసిక్తం' అన్నారు మహాకవి శ్రీశ్రీ. రక్తం ఏరులైపారు తున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నా? ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్ట ల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపు? యధేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా? మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ ప్లలెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని గొప్పలు చెప్పుకుంటూ విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా కలిగిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లు? ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు.. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని ఓ ముస్లిం డాక్టర్ కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూ? ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలో? చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూ? హక్కులను పాతరేస్తున్నారు. 'మన పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదు? స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్. సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్థించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా పాటిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి.

మొదటి పేజీ తరువాయి

# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి

**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):** డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లాడారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

మొదటి పేజీ తరువాయి

# రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదు

పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్ నేతలు చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ సీఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. విదేశీ శక్తులు ఆక్రమిస్తే భారతీయులేమైనా లాలీపాప్ తింటూ కూర్చుంటారా? అని చురక అంటించారు. ఇలాంటి వ్యవహారాల్లో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పశ్చిమ బెంగాల్ కట్టుబడి ఉంటుందన్నారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ఆమె మాట్లాడారు. బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావించారు. బంగ్లాదేశ్‌లో కొందరు చేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన దేశ విదేశాంగ కార్యదర్శి ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉన్నారని, అనవసరంగా ఇక్కడి వారు ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు.బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, అక్కడి నేతల వ్యాఖ్యలను బెంగాల్‌లోని ఇమామ్‌లు కూడా ఖండిస్తున్నట్లు చెప్పారు. అక్కడ పరిస్థితులు మరింత దిగజారితే అక్కడి మన బంధువులు, మిత్రులపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ఏదైనా మాట్లాడితే సంయమనం పాటించాలన్నారు. పరిస్థితులు దిగజారకుండా చూడాలన్నారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశాలపై తమ దేశానికి హక్కులు ఉన్నాయని ఇటీవల ఢాకాలో ఏర్పాటు చేసిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇది చర్చనీయాంశంగా మారింది.

# అదానీ, రేవంత్ భాయ్ భాయ్..

### అసెంబ్లీ గేటు వద్ద టీషర్ట్ లొల్లి!

### బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

### పోలీసులను నిలదీసిన కేటీఆర్

### కేటీఆర్ఎస్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):** తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద టీ షర్ట్స్ లొల్లి జరిగింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ ఫొటోలు ఉన్న టీ షర్టులను ధరించి అసెంబ్లికి రావడంతో.. బీఆర్ఎస్ సభ్యులను గేటు వద్దే అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ గేటువద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ధర్నా చేశారు. అటు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేసి.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'ఢిల్లీలో అదానితో కుస్తీ.. గల్లీలో దోస్తీనా. రేవంత్ రెడ్డి ఎంత చెప్పినా వినడం లేదు. అందుకే టీషర్టులు ధరించి అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేయబోతున్నాం. తెలంగాణ తల్లి మాది. కాంగ్రెస్ తల్లి మీది. బతకమ్మ తీసి.. చేయి గుర్తు పెడతారా' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాసనసభలోకి వెళ్లకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకొని అరెస్టులు చేయడం పట్ల.. హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆదానీ దొంగ అని, అవినీతి చేసిండని రాహుల్ గాంధీ తిడితే.. రేవంత్ రెడ్డి ఇక్కడ చీకటి ఒప్పందాలు చేసుకుంటడు. అలయ్ బలయ్ చేసుకుంటడు. ఆదానీతో వేలకోట్ల రూపాయలు ఒప్పందాలు చేసుకుంటడు. ఇదెక్కడి న్యాయం' హరీష్ ప్రశ్నించారు. 'వివిధ మార్గాల్లో ప్రతిపక్షాలు నిరసనలు తెలియచేస్తుంటాయి. అడ్డుకోవడం దుర్మార్గం. అక్రమ సంబంధాలు, చీకటి ఒప్పందాలు బయట పడుతాయని ప్రతిపక్షాన్ని సభలోకి రాకుండా అడ్డుకుంటున్నారు. సభ ఏకపక్షంగా జరిపే ప్రయత్నం చేస్తున్నారు. ఆదానీతో చీకటి ఒప్పందం బయటపడిందని, మేము ప్రశ్నిస్తామని భయపడుతున్నరు. మమ్మల్ని సభలోకి రాకుండా ఎందుకు ఆపుతున్నావు రేవంత్ రెడ్డి? పార్లమెంట్ లో రాహుల్, ప్రియాంకలు ఆదానీ, మోదీ భాయి భాయి అనే స్లోగన్స్‌తో టీషర్ట్స్ వేసుకున్నరు. మేము ఇక్కడ అదే విధంగా మీ చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తే తప్పేంటి.. నువ్వు తప్పు చేసినవు కాబట్టే నీకు భయం' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు.

# పార్లమెంటులో కొనసాగిన వాయిదాల పర్వం

### మణిపూర్ హింసపై చర్చకు

### రాహుల్ పట్టు

**న్యూఢిల్లీ,డిసెంబర్9(తెలంగాణ వీణ):** పార్లమెంట్ ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి దాదాపుగా ఇదే పరిస్థితి. అయితే సోమవారం ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ ఎప్పటిలాగా ప్రారంభమైంది. కానీ మణిపూర్‌లో అశాంతి, శంభులో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో వాటిపై చర్చ జరగాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన విపక్షాలు పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో సభ ప్రారంభమైన కొన్ని నిమిషాల్లోనే వాయిదా పడింది. మధ్యాహ్నాం 12.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక ఈ శీతాకాల సమావేశాలు మరికొద్ది రోజుల్లో.. ముగియనున్నాయి. దీంతో ఈ సమావేశాల్లో ముఖ్యంగా మూడు కీలక బిల్లులు... రైల్వే (అమాండమెంట్) బిల్లు 2024, డిజాస్టర్ మేనేజ్‌మెంట్(అమాండమెంట్) బిల్లు 2024, బ్యాంకింగ్ లాస్ (అమాండమెంట్) బిల్లు 2024 బిల్లులను ఈ రోజు ఆమోదం పొందే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. నవంబర్ 25వ తేదీన ప్రారంభమైనాయి. నాటి నుంచి నేటి వరకు మణిపూర్ లో అశాంతి, శంభులో హింసతోపాటు పలు సమస్యలపై సభలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టుబడుతోన్నాయి. అందుకు సభలో సమయం కేటాయించకపోవడంతో.. ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. నిరసనకు దిగాయి. ఈ నేపథ్యంలో సభ సజావుగా సాగడం లేదు. మరోవైపు విపక్షాల తీరును బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి తీవ్రంగా తప్పు పడుతోంది. ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు, ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగించేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భాగమయ్యారని బీజేపీ మండిపడ్డింది.

# కెనడా, మెక్సికోలకు ట్రంప్ చురకలు

### రాయితీలు ఎందుకు ఇవ్వాలని దెప్పి పొడుపు

### దాని బదులు అమెరికాలె చేరాలని సూచన

**వాషింగ్టన్,డిసెంబర్9(తెలంగాణ వీణ):** అధికారం చేపట్టడానికి మరికొద్ది రోజుల ముందే ట్రంప్ తన మనోభావాలను, చర్యలను మెల్లగా బయటపెడుతున్నారు. కెనడా, మెక్సికోలు అమెరికాలో విలీనం కావడం మంచిదని సూచిస్తున్నారు. పొరుగు దేశాలు పొందుతున్న రాయితీలపై అమెరికాకు కాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పైవిధంగా స్పందించారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండు అమెరికా రాష్ట్రాలైతే సరిపోతుందని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. 'కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లకు పైగా రాయితీలు కల్పిస్తున్నాం. ఇక, మెక్సికోకు 300 బిలియన్ డాలర్ల సబ్సిడీ ఇస్తున్నాం. ఎందుకు ఆ దేశాలకు మనం రాయితీలు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. దానికంటే ఆ రెండు దేశాలు అమెరికాలో విలీనమైతేనే మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అక్రమ వలసదారులను కట్టడి చేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని కాబోయే అధ్యక్షుడు ఇదివరకే హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇటీవల కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశమయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు, సబ్సిడీల అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణా కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా.. అమెరికా 51వ రాష్ట్రంగా చేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు వార్తలు వచ్చాయి. ఈసందర్భంగా అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారుల గురించి ట్రంప్ స్పందించారు. అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే పుట్టుకతో సంక్రమించే పౌరసత్వ అంశంపై దృష్టిసారిస్తానని చెప్పారు. జాతీయ అత్యయిక పరిస్థితి తరహాలో వచ్చే నాలుగేళ్లలో అక్రమ వలసదారులను దేశం దాటిస్తానని వ్యాఖ్యానించారు. డ్రీమర్ ఇమిగ్రెంట్స్' విషయంలో ఓ ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకొనే అంశాన్ని పరిశీలిస్తానన్నారు. ఇక, తాను అధికారంలోకి వచ్చిన తొలి రోజే క్యాపిటల్ భవనంపై దాడి కేసును ఎదుర్కొంటున్న 900 మందికి క్షమాభిక్ష పెడతానని ట్రంప్ సూచన ప్రాయంగా వెల్లడించారు. అంతకుముందు 2020లో జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ఓటమి తర్వాత.. 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు క్యాపిటల్ భవనంపైకి దూసుకొచ్చి దాడి చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే అవకాశం ఉందని సమాధానమిచ్చారు.

# వ్యాసరచన,కృతజ్ఞత సభ పై ఓయూ లో నిరుద్యోగ జెఏసి ప్రచారం

తెలంగాణ వీణ/ఓయూ:

డిసెంబర్-12 మద్యాహ్నం 2-గంటలకు ఓయూ ఆర్ట్స్ కాలేజ్ రూమ్ నెంబర్-57లో కాంగ్రెస్ ప్రభుత్వం-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది ప్రజా పాలన అనే అంశం పై వ్యాసరచన పోటీ గురించి మరియు డిసెంబర్-18న ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద సాయంత్రం-5 గంటలకు జరిగే కృతజ్ఞత సభ పై ఓయూ లైబ్రరీలో సోమవారం విస్తృతంగా ప్రచారం చేసిన నిరుద్యోగ జెఏసి నేతలుకోటూరి మానవతారాయ్,రెడ్డి శ్రీను,బోనాల నగేష్,భీమ్ రావ్ నాయక్,మల్లికార్జున్,అశోక్,చందు,సాయి తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసును సన్మానిస్తున్న ఏ డి చత్రపతి ఘన సన్మానం..

తెలంగాణ వీణ/ఓయూ:

పద్మశాలి కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని నియమించండి చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసును సన్మానిస్తున్న ఏ డి చత్రపతిపద్మశాలి కార్పొరేషన్ పాలకవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించి రూపాయలు 2500 కోట్లు కేటాయించాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని కోరారు చేనేత మరియు జూలీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి చిక్కా దేవదాసు అతిథిగా పాల్గొన్నారు. గత ప్రభుత్వం చేయలేని చేనేత 30 కోట్ల రుణం మాఫీ తో పాటు 290 కోట్ల బకాయి ఈ ప్రభుత్వం విడుదల చేసిందని చిక్కా దేవదాసు అన్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాలను స్థాపించి కళాశాలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేనేతల పై ఉన్న చిత్తశుద్ధిని నిరూపించు కున్నారని అన్నారు.చేనేత సహకార సంఘాలకు గత 11 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించకుండా టెస్కో కి పాలక వర్గాన్ని నియమించ కుండా కాలయాపన చేయడం వల్ల సహకార సంఘాలు దెబ్బతిన్నాయి సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని కోరారు. త్రిఫ్ఫండ్ పథకాన్ని యధా విధంగా తిరిగి కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో చేనేతకు పూర్వ వైభవం సంతరించు కుంటుందని ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో చిక్కా దేవదాసు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి కమిషనర్ ఆఫీస్ ఏడి చత్రపతి చేనేత నాయకులు పద్మశ్రీ గజం అంజయ్య చెరుకు స్వామి కర్నాటి ధనుంజయ కత్తుల సుదర్శన్ రావు చేనేత అధికారులు చేనేత కార్మికులు పాల్గొన్నారు. డాక్టర్ చిక్కా దేవదాసును ఏ డి చత్రపతి చేనేత శాలువాతో ఘనంగా సన్మానించారు.



# ఓయూలో శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

తెలంగాణ వీణ/ఓయూ:

ఓయూ విద్యార్థి %చీూఖ×% నాయకుడు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో సోనియా గాంధీ జన్మదినం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్ మాట్లాడుతూ తెలంగాణకి ఘనమైన చరిత్ర గలదని, ఎంతో సహజ సంపద,వనరులు తెలంగాణ ప్రాంత ప్రజలకే చెందాలని పోరాడిన మేధావులు, విద్యార్థుల మరియు ఎంతోమంది అమరవీరుల త్యాగాలను గుర్తించి, శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని, సోనియా గాంధీ త్యాగాల గురించి, స్వరాష్ట్ర ఏర్పాటు నేపథ్యం గురించి విద్యార్థులు తెలుసుకొని ,భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంత ఉందని అన్నారు, ప్రజా పాలన అందిస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థి, నిరుద్యోగులు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు మరియు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ గత ప్రభుత్వ పేపర్ లీకేజీల పై , నిరుద్యోగ సమస్యపై నాతో పాటు కలిసి పోరాడి, నేను కన్వీనర్ గా ఉన్న నిరుద్యో చైతన్య బస్సు యాత్ర లో నరసింహ కీలకపాత్ర పోషించాడు అని గుర్తు చేశాడు, విశిష్ట అతిథిగా విచ్చేసిన డా. సల్ల సౌజన్య ఇందిరా శక్తి అభియాన్ నేషనల్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థి అమరవీరుల త్యాగాలు పోరాటాలను గుర్తించి, శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, మళ్లీ అదే విద్యార్థులు నియంతృత్వ కేసీఆర్ కుటుంబ పాలన దించుటలో యూనివర్సిటీ విద్యార్థులు ప్రత్యేకంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల పాత్ర కీలకమైనదని, ప్రత్యేకంగా మహిళలు, విద్యార్థినిలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు పనిచేస్తున్న ఇంద్ర శక్తి అభియాన్ మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. కార్యక్రమ నిర్వహకుడు తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వలిగొండ నరసింహ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది ప్రజా పరిపాలన విద్యార్థి నిరుద్యోగులకు భరోసానిచ్చిందని, గడీలకు పరిమితమైన తెలంగాణ తల్లిని విగ్రహానీ , సబ్బండ వర్గాల తల్లుల ప్రతిరూపంగా రూపొందించి సెక్రటేరియట్ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున జీవం ఉట్టిపడేలా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడాని, కెసిఆర్ కుటుంబం, బిఆర్ఎస్ కార్యకర్తలు, పలువురు కుహన మేధావులు వ్యతిరేకించడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు వెంకట్ ముదిరాజ్, నందు,శంకర్ యాదవ్, అభిలాష్, సురేష్ యాదవ్, ప్రవీణ్ నాయక్, అనిల్ గౌడ్, రిత్విక్ నాయక్, సంజీవ్ ,సతీష్, మామిడాల రవి కుమార్, అంజి, రవీందర్, తదితర విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# సిసి రోడ్డు పనులు ప్రారంభం

తెలంగాణ ,వీణ, ,మల్కాజిగిరి..

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వినాయక్ నగర్ లోని రోడ్ నెంబర్ 24 లో నూతనంగా చేపట్టిన సి.సి రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్త కాలనీ వాసులు పాల్గొన్నారు.తక్షణమే ఈ సమస్యపై స్పందించి చర్యలు చేపట్టినందుకు కాలనీ వాసులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు.






# మానికేశ్వరి నగర్ లో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఘనంగా కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవ వేడుకలు .

తెలంగాణ వీణ/

తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ మానికేశ్వరి నగర్ లో సోనియా గాంధీ జన్మదినం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలు పురస్కరించుకొని సికింద్రబాద్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ కేక్ కట్ చేసి చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ సికింద్రబాద్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్మాట్లాడుతూ తెలంగాణకి ఘనమైన చరిత్ర గలదని, ఎంతో సహజ సంపద,వనరులు తెలంగాణ ప్రాంత ప్రజలకే చెందాలని పోరాడిన మేధావులు, విద్యార్థుల మరియు ఎంతోమంది అమరవీరుల త్యాగాలను గుర్తించి, శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని, సోనియా గాంధీ త్యాగాల గురించి, స్వరాష్ట్ర ఏర్పాటు నేపథ్యం గురించి విద్యార్థులు తెలుసుకొని ,భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంత ఉందని అన్నారు, ప్రజా పాలన అందిస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థి, నిరుద్యోగులు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి.లాజరస్,జి.వెంకటేష్, ఏ.లింగయ్య,అశోక్,వి.రవి,కే.నరసింహ, ఇ.నరసింహ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా సోనియా గాంధీ జన్మ దిన వేడుకలు

తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:

యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ ఆఫీసులో తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, టౌన్ అధ్యక్షులు బందరపు బిక్షపతి గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్ గౌడ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ యాదవ్ కలకుంట్ల బాల నరసయ్య గౌడ్,, సుడుగు జీవన్ రెడ్డి సుడిగు శ్రీనివాస్ రెడ్డి,కలకుంట్ల భాల్నార్సయ్య,, బూడిద భాస్కర్ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్ బరిగే రామచందర్ గౌలికర్ రాజేష్ పల్లె పార్టీ మహేష్ పల్లెపాటి శ్రీను బలరాం ములుగు నరసింహ సంజీవ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





# మేడం మాకు న్యాయం చేయండి

## ఆర్డీవోకు అప్లికేషన్లు ఇస్తున్న ముంపు బాధితులు

## పంపు గ్రామస్తులకు తగు న్యాయం చేస్తాము

## ఆర్డీవో చంద్రకళ

**తెలంగాణ వీణ గజ్వేల్**

కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులకు తగు న్యాయం చేస్తామని గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ అన్నారు.కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులైన మామిడియాల గ్రామస్తులు ఆర్డీవో చంద్రకళను కలిసి వారి బాధను చెప్పుకున్నారు. ఏడు సంవత్సరాల నుండి మాకు పరిహారం అందలేదని అప్పటి ఆర్డీవో మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి దృష్టిలకు తీసుకెళ్లిన కూడా పరిష్కరించలేదని అన్నారు. న్యాయంగా మాకు రావాల్సిన పరిహారం డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇప్పించాలని ఆర్డీవోను వేడుకున్నారు. ఏడేళ్లయినా మా సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. మాకు సంబంధించిన భూములు ఇల్లులు మీకు అవసరం వస్తాయి కానీ మాకు న్యాయం చేయడం ఎందుకు ఆలస్యం అవుతుందని వారు ఆర్డిఓ చంద్రకళను అడిగారు. ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ ముంపు గ్రామస్తులకు తగు న్యాయం చేస్తామని అన్నారు. మీరు ఇచ్చిన లిస్టును వెరిఫై చేయించి త్వరగా పరిహారం అందేటట్లు చూస్తామని అన్నారు. ఇంతకాలం లేట్ అయిందని బాధపడొద్దని అధైర్యపడుద్దని ఆమె అన్నారు



# ప్రతి ఎలక్షన్స్ లో తప్పులతడకగా ప్రవేశపెడుతున్న

# ఓటర్ లిస్టు ని సరి చెయ్యండి...

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి.**

ప్రజావాణిలో
డిసి కి వినతి పత్రం
సమర్పించిన వివేకానంద రైసింగ్
సొసైటీ అధ్యక్షుడు.
- చనిపోయిన వారికి ఓట్లు..
బ్రతికున్న వారి ఓట్లు గల్లంతు...
- మల్కాజిగిరిలో 25 ఏళ్లు దాటిన ఎంతో మంది
యువతీ యువకులకు
ఇంకా ఓటు హక్కు లేదు
-వివేకానంద రైసింగ్
సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు

మల్కాజిగిరి నియోజకవర్గం కి చెందిన వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు, సోమవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఎలక్షన్స్ లో తప్పులతడకగా ఎలక్షన్ కమిషన్ వారు ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్టు ని సరి చేయండి అంటూ వినతి పత్రాన్ని డిసి రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా కుమ్మరి రాజు, డిసి గోధుమల రాజుకి ప్రతి ఎలక్షన్స్ లో తప్పులతడకగా ప్రవేశపెడుతున్న ఓటర్ లిస్ట్ బాగోతం వివరించడం జరిగింది. జిహెచ్ఎంసి ఎలక్షన్స్ నుండి మొదలుకొని, ఎమ్మెల్యే సాధారణ ఎలక్షన్స్ , ఎంపీ ఎలక్షన్స్ లో

ప్రతిసారి ఒకే రకమైన ఓటర్ లిస్టు ని ఎలక్షన్ కమిషన్ వారు ప్రవేశపెట్టడాన్ని కుమ్మరి రాజు తప్పు పట్టారు. మల్కాజిగిరిలో స్థానికంగా నివసిస్తున్న ఎంతోమంది ఓట్లు గల్లంతయాయని, మరికొంతమందికి అల్వాల్ ఇతర ప్రాంతాల్లో ఓట్లు కేటాయించడం, అదేవిధంగా ఐదు, పది సంవత్సరాల కిందట చనిపోయిన వ్యక్తులకు పదేపదే ఓటర్ లిస్టులో ఓట్లు రావడం చూస్తుంటే ప్రతి ఏటా జిహెచ్ఎంసి అధికారులు, ఎలక్షన్ కమిషన్ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వే అంతా ఉత్తదేనా అని ప్రశ్నించారు. మల్కాజిగిరిలో 25 సంవత్సరాల వయసు దాటిన ఎంతోమంది యువతి యువకులు ఇంకా ఓటు నమోదు చేసుకోలేదని, అలాంటి వారికి అవగాహన కల్పించి ఓటు నమోదు చేసుకోవడానికి కృషి చేయాలని కోరారు.




ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రాజు మాట్లాడుతూ సదరు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అవ్వడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రుద్రూర్ లో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

**తెలంగాణా వీణ హైదరాబాద్**

తెలంగాణా ఇచ్చిన సోనియ జన్మదిన వేడుకలు రుద్రూర్ లో ఘనంగా నిర్వహించారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్ర శేఖర్ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్ టౌన్ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నితిన్ పటేల్ ఉపాధ్యక్షులు మహేష్ లు కేక్ కట్ చేసి సోనియా జిందాబాద్ కాంగ్రెస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఇందూర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ తెలంగాణా ను ఇచ్చిన సోనియాగాంధీ జన్మదినాన్ని రాష్ట్ర స్థాయిలో ఘనంగా జరుపునకున్నారని,కాంగ్రెస్ పార్టీ పై విమర్శించే హక్కు ఎవ్వరికి లేదన్నారు.కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షులు రవి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నికైన నితిన్ పటేల్.ఉపాధ్యక్షులు మహేష్ లను శాలువా తొ సన్మానించారు.





# సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడిగా గుంటి లక్ష్మణ్ .

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి.**

సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ సభ్యుడిగా నేరేడ్మెట్ కి చెందిన గుంటి లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ప్రస్తుతం మల్కాజిగిరి మండల కార్యదర్శిగా కొనసాగుతూ జిల్లా కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. సోమవారం ఈ నియమకాన్ని జిల్లా కమిటీ ఎంపిక ప్రకటించారు. . తనపై నమ్మకం ఉంచి జిల్లా కమిటీ సభ్యుడి గా నియమించిన నందుకు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ని సిపిఎం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి పోరాటాలు చేపడతామన్నారు.




# అయ్యప్ప స్వాములకు ప్రసాద వితరణ చేస్తున్న శ్రీ ధర్మశాస్త్ర భక్త సేవ సమితి

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి.**

శ్రీ ధర్మశాస్త్ర భక్త సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో, ఎస్వీఆర్ క్యాటరర్స్ నేతృత్వంలో మొదటి సంవత్సరంగా అయ్యప్ప స్వామి మాలాదారులకు, మల్కాజిగిరి నియోజకవర్గం బండ చెరువు వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ ఏడు ప్రారంభించడం జరిగింది. నవంబర్ 24 నుండి జనవరి 3వ తేదీ వరకు 41 రోజులు అయ్యప్ప స్వామి మాలదారులకు నిత్య ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8 మంది సభ్యులతో కూడిన శ్రీ ధర్మశాస్త్ర భక్త సేవా సమితి సభ్యులు వారి మిత్ర బృందం, భక్తుల సహకారంతో నిత్య ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నిత్యం 200 నుండి 250 మంది స్వాములు ప్రసాద వితరణలో పాల్గొంటున్నారని అన్నారు . కార్యక్రమాన్ని గిరి ప్రసాద్, ఎస్వీఆర్ క్యాటరర్స్ వెంకటేశ్వరరావు, గోవర్ధన్ రెడ్డి, మోనేష్, సైదులు, రవి, తదితరులు నిర్వహిస్తున్నారు.






# కొండ పైన సాంస్కృతిక కార్య క్రమాలు

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు సందర్భముగా నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉమామహేశ్వరి బృందం వారిచే భక్తి సంగీత కార్యక్రమం నిర్వహింపబడినది



# మల్కాజిగిరి చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు.

## కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే

## మైనంపల్లి హనుమంతరావు

**తెలంగాణ వీణ మల్కాజిగిరి..**

తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా సోమవారం మల్కాజ్గిరి చౌరస్తాలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని కేక్ కటింగ్ చేశారు. అనంతరం కొత్తగా నియమింపబడిన యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ నాయకులు బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనాలా ప్రవీణ్,ఉమేష్ సింగ్, సానాది శంకర్,సయ్యద్ మబ్బు,ఫరీద్, ఫారూఖ్,ప్రభ,రోజా రమణి, శారదా, సిరిగిరి రాజు,కుమార్, పిట్టల నాగరాజు రామచందర్, చెన్నారెడ్డి, శ్రీరామ్, ఇస్తారి, బాలరాజు యాదవ్, ఆగమయ్య, కుట్టి శీను, ఆశ, సత్యమూర్తి,బ్రమయ్య, పరమేష్, తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణలో పౌరసేవలు మరింత సులభతరం

## సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి

## యాప్ ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ

**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):**

తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ చెల్లింపులు, అప్లికేషన్లు, సర్టిఫికెట్‌లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది. మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలకు, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్టు అధికారులు వివరిస్తున్నారు.

# ఇందిరా నెహ్రూ నగర్ లో రైల్వే ట్రాక్ ఇరువైపులా పరిశీలన

## రైల్వే అధికారులు కార్పొరేటర్

## మేకల సునీత రాము యాదవ్

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి.**

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో రైల్వే ట్రాక్ ఇరువైపుల ఉన్న చెత్తాచెదారం , చుట్టుకొమ్ముల తొలగింపు పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ , జిహెచ్ఎంసి ఏఎంహెచ్ ఓ మంజుల రైల్వే అధికారులు మల్లికార్జున్ రైల్వే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా ఇందిరా నెహ్రూ నగర్ లో ఉన్న రైల్వే ట్రాక్ ఇరువైపులా చెత్తాచెదారం పేరుకుపోయి క్రిమి కీటకాలకు అండగా మారిందన్నారు. దానివల్ల పరిసర ప్రాంతాలు నివాసముంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు రైల్వే అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు సోమవారం సిబ్బందితో వచ్చి జెసిపి ద్వారా రైల్వే ట్రాక్ ఇరువైపుల ఉన్న చెత్తా చదవడంతో పాటు చుట్టుకొమ్మలను సైతం తొలగించారు . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, పారిశుధ్య జవాన్ అలీ రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
10 మంగళవారం డిసెంబర్ 2024

# సోనియాగాంధీ త్యాగ ఫలితం తెలంగాణ

## నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన దేవత

**తెలంగాణ వీణ,చేగుంట**

సోనియా గాంధీ త్యాగ ఫలితం తెలంగాణ అని నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని పార్టీని పణంగా పెట్టి తెలంగాణ, ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, అన్నారు, అనంతరం, చేగుంట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఆధ్వర్యంలో భారతదేశానికి స్ఫూర్తి ప్రధాత. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేర్చిన తల్లి.. శ్రీమతి సోనియా గాంధీ గారికి, జన్మదిన శుభాకాంక్షలు, తెలియజేస్తూ వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మొజమీల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, కురుమ లక్ష్మి, మహేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,పిసెర్మెన్ సోమ వెంకటేష్,మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు మద్దూరి రాజు, దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అంకాన్నగారి సాయి కుమార్ గౌడ్, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ మైనారిటీ సెల్ అధ్యక్షులు తయబ్ జిల్లా మహిళా నాయకురాలు కురుమ లక్ష్మి సీనియర్ నాయకులు పుర్ర అగం,శంకరయ్య,జూకంటి రాజు, నదీమ్,,అశోక్,స్వామి, సంతోష్ ,శ్రీను నాయక్, కిషన్ నాయక్ భాస్కర్ నాయక్,శ్రీను నాయక్, నజీర్ వివిధ గ్రామ అద్యక్షులు యూత్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,



# అఖిల భారత పద్మశాలి అన్నసత్రంలో

# ఉచిత వైద్య శిబిరం

**తెలంగాణ వీణ/యాదగిరి గుట్ట:**

ఉచిత వైద్య శిబిరం వలన పేదలకు ఎంతో మేలు కత్తుల సుదర్శన్ అఖిల భారత పద్మశాలి అన్నసత్రం యాదగిరిగుట్ట ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారని ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ తెలిపారు. కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు రీసెర్చ్ సెంటర్ ఎల్బీనగర్ వారి వైద్య బృందంచే పరీక్షలు నిర్వహించారు, 130 మంది పరీక్షలు చేసుకున్నారుఅధ్యక్షులు బిపి, షుగర్ పరీక్షలు మరియు అవరం ఉన్నా వారికి ఉచితముగా మందులు ఇవ్వడం జిగింది కత్తుల సుదర్శన్,కార్యాధ్యక్షులు డీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ చిక్కా దేవదాసు, పర్యవేక్షకులు మంగలంపల్లి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు చుంచు నాగ భూషణం కోమటి సత్యనారాయణ, కోశాధికారి



బడుగు మల్లేశం, రాష్ట్ర పురోహిత సంఘం అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, పాశికంటి నాగమూర్తి,కోడూరు రాజు, పట్టణ అధ్యక్షుడు యెర్రగుంట వెంకటేష్ ,ధర్మకర్తలు మార్గం యాదగిరి, మిర్యాల లక్ష్మీ, కైరంకొండ సుదీర్,బొమ్మ



సూర్యనారాయణ, లక్ష్మి నారాయణ, బొగ పురుషోత్తం,డీకొండ వెంకటేష్, ఎర్రగుంట్ల శేఖర్, మెరుగు మదు ,అంకం రాజు,అంకం సత్తయ్య, భాగ్యలక్ష్మి, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు. భవదీయుడు. రచ్చ శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి అఖిల భారత పద్మశాలి అన్న సత్రం యాదగిరి గుట్ట

# ప్రజావాణి లో వాటర్ వర్క్స్, కరెంట్, ఆరోగ్య సేవలకు సంబందించిన ఫిర్యాదులు తీసుకోవాలి

## - మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్.

**తెలంగాణ వీణ ,మల్కాజిగిరి.**



మల్కాజ్గిరి సర్కిల్ ఆఫీస్ లో ప్రజావాణి కార్యక్రమం లో మల్కాజ్గిరి కార్పొరేటర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా రోడ్డు కబ్జా కు సంబందించిన బాలసరస్వతి నగర్ వాసుల ఫిర్యాదును అధికారులకు ఇవ్వడం జరిగింది.అదే విధంగా పెన్షన్స్, ఉచిత గ్యాస్, ఉచిత గ్యాస్ తదితర పధకాలకు దరఖాస్తు చేసుకున్న తర్వాత కూడా రాని వారికి వెంటనే న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ప్రజావాణి లో వాటర్ వర్క్స్, కరెంట్, ఆరోగ్య సేవలకు సంబందించిన ఫిర్యాదులు తీసుకోవాలని, సంబంధిత అధికారులను సర్కిల్ ఆఫీస్ లోని ప్రజావాణి కి పిలవాలని డిమాండ్ చెయ్యడం జరిగింది.పలు ప్రభుత్వ సంస్థల లోపల సమన్వయము లేక గ్రీన్ వేస్ట్ ఎత్తివేత, డ్రైనేజీ సమస్య, విరిగిన కరెంట్ పోల్స్ లాంటి అనేక సమస్యలు పరిష్కారం కావట్లేదని అన్నారు.సర్కిల్ ఆఫీస్ ,జి. హెచ్. ఎం. సి ప్రధాన కార్యాలయం మధ్య సమన్వయము లేక డూప్లికేట్ ఆస్తి పన్ను సమస్యలు సైతం మూలన పడ్డాయన్నారు.వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి తగిన చెర్యలు తీసుకోవాలని లేని పక్షం లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం భాస్కర్, సీతారాం మూర్తి, సుమతి, రవి, నందు యాదవ , జి. హెచ్. ఎం సి అధికారులు పాల్గొన్నారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# అన్ని విషయాల్లో ప్రభుత్వం విఫలమయింది

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి

## మహిళా లోకమంతా ఏకమై

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతుంది

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):**



ఓవైపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మరోవైపు, తెలంగాణ తల్లుల వంటి ఆశా వర్కర్లను అరెస్ట్ చేయిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రూ. 18 వేలు జీతం ఇవ్వాలని ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉసిగొలిపిందని విమర్శించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పెద్దలు చేపట్టిన పనులకు రూ. వేల కోట్ల బిల్లులు చెల్లిస్తున్నారని... చిన్నచిన్న పనులు చేసిన సర్పంచ్ లకు మాత్రం బిల్లులు చెల్లించడం లేదని రాజేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల మంది సర్పంచ్ లు ఆందోళన చేస్తున్నారని, వారి గోడును పట్టించుకునే వారే లేరని అన్నారు. అన్ని విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని దుయ్యబట్టారు.గ్రామాల్లో స్ట్రీట్ లైట్లకు కూడా డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. మహిళా లోకమంతా ఏకమై కాంగ్రెస్ ను గద్దె దించుతుందని చెప్పారు.

# సోనియా గాంధీ సారధ్యంలోనే 60 ఏండ్ల కళ సాకారం

## - ఆదం సంతోష్ కుమార్,

**తెలంగాణ వీణ/తార్నాక:**

తెలంగాణ ప్రజల 60 ఏళ్ల చిరకాల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రం కళను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకే దక్కుతుందని సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి(కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి) ఆదం సంతోష్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం నియోజక వర్గం వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేక్ కటింగ్, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.సికింద్రాబాద్ సంయుక్త కార్యదర్శి చింతల్ కిట్టు ఆధ్వర్యంలో తార్నాకలోని అమృతానందమయి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎన్.శశాంక్, నరేష్, వెంకీ, ప్రమోద్, అనీల్, సందీప్, బ్రహ్మాజీ తదితరులున్నారు. మాణికేశ్వర్ నగర్ లో బర్త్ డే కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కమిటీ మెంబర్ వి. లాజరస్, తార్నాక డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్, డీసీసి ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.లాలాపేటలో బ్లాక్ ప్రసిడెంట్ నేతికార్ సురేషాల్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రవీనక్కుమార్, ఆటో శ్రీనివాస్, జగ్గు తదితరులున్నారు.







# బంగ్లాదేశీలో మానవ హక్కుల ఉల్లంఘనపై తార్నాకలో సెమినార్

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బంగ్లాదేశ్లో మానవ హక్కుల ఉల్లంఘన అనే అంశంపై సెమినారు నిర్వహించారు.అసోసియేషన్ ప్రసిడెంట్ డా. పి. మోహన్రావు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్లో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు, ఓయూ మాజీ వైస్ చాన్స్ లర్ ప్రొ. టి. తిరుపతిరావు, యశ్వంత్రావు చౌహాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొ. వాయునందన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో లో మానవ హక్కుల ఉల్లంఘటన జరుతుండంపై వక్తలు ఆవేధన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అక్కడి హిందువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. దాదాపు 69 హిందూ దేవాలయాలపై దాడి జరుగడం దురదృష్టకరం అన్నారు. ఒకప్పుడు బంగ్లాదేశ్లో 30 శాతం ఉన్న హిందువులు ప్రస్తుతం కేవలం 8 శాతాకి పడిపోయారని అందుకే నేడు అక్కడ ఆ పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. కావునా బంగ్లాదేశ్ నుంచి భారత్కు వస్తున్న వలసలను వెంటనే ఆపివేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారతీయులంతా వారికి నైతిక మద్దతు తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో అన్ని అన్నిమతాలను, సంస్కృతులను గౌరవించే సాంప్రదాయం ఉందన్నారు. అది బంగ్లాదేశ్లో లో లేకపోవడం బాదాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ పి. రామ్మోహన్రెడ్డి. డా. టివి రావు, నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి జలంధర్రెడ్డి. హరికుమారి, గోఖుల్నగర్ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.





# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16 వరకు వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీకి వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సభలో వెల్లడించారు. ఈ విగ్రహావిష్కరణకు అందరూ రావాలంటూ సభాముఖంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు, సభ్యులు తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ ఎదుట నిరసనకు దిగారు. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాక సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం నమూనా అంశంపై వివరణ ఇచ్చారు. విగ్రహం నమూనా మార్పుపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు సభ్యులు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారికంగా జరుపుకోవాలని సభలో నిర్ణయించారు. అనంతరం సభను 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

## నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం

**న్యూఢిల్లీ,డిసెంబర్9(తెలంగాణ వీణ):**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్ గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

# విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

## పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే%౮% టీజీ బాగుందని వెల్లడించారు.మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.



# టంగ్‌స్టన్ మైనింగ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

**మధురై, డిసెంబర్9(తెలంగాణ వీణ):**

తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో టంగ్‌స్టన్ మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. వాటర్ రిసోర్స్ మినిస్టర్ దురై మురుగన్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీ ప్రవేశపెట్టారు. కేంద్ర సర్కారును ఈ తీర్మానం తీవ్రంగా విమర్శించింది. తమిళనాడు అభ్యంతరాలను లెక్కచేయకుండా కేంద్రం మధురైలో టంగ్‌స్టన్ మైనింగ్‌కు అనుమతులు ఇచ్చిందని మండిపడింది.అసెంబ్లీలో తీర్మానానికి ఆమోదం లభించడానికి ముందు దీనిపై తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. చివరకు ఆ తీర్మానానికి సభ ఆమోదం లభించింది. కేంద్ర ప్రభుత్వం మధురై నగరంలోని టంగ్‌స్టన్ గనులను తవ్వడానికి వేదాంత గ్రూప్‌కు అనుమతి ఇచ్చింది. దీనిపై అక్కడి ఆరిట్టపట్టి వాసులు ఆందోళనకు దిగారు. మైనింగ్‌ను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. దాంతో రాష్ట్ర సర్కారు మైనింగ్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపింది.

# భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయం

## కశ్మీర్‌ను ప్రవ్యతిరేఖ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ కు సంబంధాలు

## జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు

## కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ

**న్యూఢిల్లీ,డిసెంబర్9(తెలంగాణ వీణ):**

కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపుతోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతిస్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది.ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను ప్రత్యేకంగా పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్ఫ్ జతకట్టాయని ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, ఇది గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

# తెలుగు సబ్జెక్ట్ తప్పనిసరేం కాదు

## 9, 10 తరగతుల సిలబస్ లో స్వల్ప మార్పు

## నిబంధనను 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):**

10 తరగతి మినహా మిగతా బోర్డులకు సంబంధించిన పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా అమలు చేయాలనే నిబంధనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసింది. ఈ నిబంధనను కేవలం 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేయాలని, 9, 10 తరగతులకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది.. తెలంగాణ రాష్ట్రంలో సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు రాష్ట్ర సర్కార్ కీలక అప్‌డేట్ జారీ చేసింది. ప్రస్తుత (2024-25), వచ్చే విద్యా సంవత్సరం (2025-26) తొమ్మిదవ, పదో తరగతి చదివే విద్యార్థులు తెలుగును ఒక సబ్జెక్టుగా చదవడంపై మినహాయింపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 2018-19 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి వరకు పాఠశాల విద్యార్థులు తెలుగును తప్పనిసరి సబ్జెక్టుగా చేస్తూ చట్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ చట్టం సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ ఇతర బోర్డుల్లో 1 నుంచి 8వ తరగతి వరకు మాత్రమే అమలు చేస్తున్నారు. 9, 10 తరగతుల విద్యార్థులు చదవడం లేదు. కేవలం ఐదు సబ్జెక్టులే చదువుతున్నారు. భాషా సబ్జెక్టుల్లో ఆంగ్లం, హిందీ మాత్రమే వీరంతా అభ్యసిస్తున్నారు. ఇతర బోర్డుల్లో తెలుగు మాతృభాష కానివారు కూడా అధిక సంఖ్యలో ఉండటమే ఇందుకు కారణం. దీంతో ఆ సబ్జెక్టులో తప్పనిసరిగా పాస్ కావాలంటే ఇబ్బందులు వస్తాయని భావించిన విద్యాశాఖ 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు అమలును మినహాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2025 ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. పరీక్ష రాసిన అభ్యర్థులు అప్లికేషన్ లేదా అడ్మిట్ కార్డు నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాల్లో డిసెంబర్ 1వ తేదీన క్లాట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు డిసెంబర్ 9న అందుబాటులో రానున్నాయి. ఇందులో వచ్చిన ర్యాంకు ఆధారంగా నేషనల్ లా స్కూల్స్, యూనివర్సిటీల్లో యూజీ, పీజీ డిగ్రీ ప్రోగ్రాలలో (ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం) ప్రవేశాలు కల్పిస్తున్నాయి. దేశవ్యాప్తంగా 24 ప్రధాన లా యూనివర్సిటీలు ఇందులో పాల్గొంటున్నాయి. కాగా ఆలిండియా స్థాయిలో ఏటా కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్)ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులు ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో చదివేందుకు అవకాశం ఉంటుంది.

# మరింత ఆలస్యం కానున్న టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఫలితాలు

## అభ్యర్థులకు తప్పని సుదీర్ఘ నిరీక్షణ

**హైదరాబాద్,డిసెంబర్9(తెలంగాణ వీణ):**

తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల ఫలితాలు, పోస్టుల భర్తీ ప్రక్రియను అవరోహణ క్రమం నిర్వహించాలని టీజీపీఎస్సీ బోర్డు నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తొలుత గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబరు 21 నుంచి 27 వరకూ జరిపారు. ఆ తర్వాత గ్రూప్-3 పరీక్షలు నవంబరు 17, 18 తేదీల్లో జరిగాయి. గ్రూప్ 2 పరీక్షలు డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్షల మాదిరిగాకాకుండా ఫలితాలను మాత్రం రివర్స్ విధానంలో విడుదల చేసేందుకు కమిషన్ సిద్ధం అవుతుంది. అంటే తొలుత గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేసి, అందులోని పోస్టులన్నీ భర్తీ చేశాక.. గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసి.. ఆ పోస్టులు కూడా పూర్తిగా భర్తీ చేపట్టాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు విడుదల చేయాలని నిర్ణయించింది. బ్యాక్‌లాక్‌లకు చెక్ పెట్టేందుకే ఈ విధానాన్ని అనుసరించనున్నట్లు టీజీపీఎస్సీ చెబుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో రీలింక్విష్‌మెంట్ విధానం అమల్లో లేనందున, మెరిట్ ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు అవకాశాలు కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతుంది. దీనిలో భాగంగానే ఉన్నత కేటగిరీ పోస్టుల తరువాత కింది కేటగిరీ పోస్టుల భర్తీ చేపట్టాలని. తద్వారా బ్యాక్‌లాగ్‌ను నివారించవచ్చని కమిషన్ భావిస్తోంది.ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకన ప్రక్రియ ప్రారంభమైంది. ఫిబ్రవరిలోగా వీటి ఫలితాలు ప్రకటించాలని, అనంతరం ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తిచేసి, తుది ఫలితాలు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. మార్చి నాటికి గ్రూప్ 1 నియామక ప్రక్రియ ముగించి, వెనువెంటనే గ్రూప్ 2 ఫలితాలు ప్రకటించాలని భావిస్తుంది. ఆ తర్వాతే గ్రూప్ 3 ఫలితాలు రానున్నాయి. గ్రూప్ 3లో 1388 పోస్టుల భర్తీ కోసం మూల్యాంకన ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. మొత్తంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి గ్రూప్స్ 1, 2, 3 పోస్టుల నియామకాలన్నీ పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# పవన్ కళ్యాణ్ కు బెదిరింపులు..

## నేరుగా చంపేస్తామంటూ ఫోన్ కాల్స్

## ఫోన్ కాల్స్ రాకతో అప్రమత్తమైన పోలీసులు



**అమరావతి, డిసెంబర్9 (తెలంగాణ వీణ):**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రావడంతో, పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏకంగా పవన్ కళ్యాణ్ ను చంపేస్తామంటూ అగంతకుడు ఫోన్ చేయగా, పోలీసుల దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. ఇటీవల పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. ఆ పర్యటనలో అక్రమ రేషన్ దందాను వెలుగులోకి తెచ్చారు పవన్. కాకినాడ పోర్టుకు పర్యటన ఖరారు కాగానే, అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అప్పటివరకు కాకినాడ పోర్టు వ్యవహారం అంతగా వెలుగులోకి రానప్పటికీ, పవన్ పర్యటనతో కేంద్రం సైతం పోర్టుపై ప్రత్యేక నిఘా ఉంచింది. కాకినాడ పోర్టు వ్యవహారం పలు మలుపులు తిరుగుతూ, నిరంతరం వార్తలో నిలుస్తోంది. మొత్తం మీద కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న అక్రమ దందాను పవన్ కళ్యాణ్ వెలుగులోకి తీసుకురావడంతో సంచలనంగా మారింది. తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఏకంగా పవన్ కళ్యాణ్ ను చంపేస్తామని హెచ్చరిస్తూ అగంతకుడు ఫోన్ చేసినట్లు సమాచారం. అలాగే అసభ్య పదజాలంతో మెసేజ్ లు కూడా రావడంతో, డిప్యూటీ సీఎం పేషీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ విషయాన్ని ముందుగా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన అధికారులు, అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపులకు పాల్పడింది ఎవరు? బెదిరింపుల వెనుక కాకినాడ పోర్టు వ్యవహారం ఉందా? లేక ఆకతాయి పనా? అనేది పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ కు భద్రత మరింత పట్టిష్టం చేయాలని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# క్రీడలు

10 మంగళవారం డిసెంబర్ 2024



# పీసీబీకి మద్దతు ఇవ్వండి.!



## భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ భారత్‌లో పాక్ ఐదుసార్లు పర్యటించింది

### పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది

వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన సమస్య ఇంకా అలాగే ఉంది. టీం ఇండియాను పాకిస్థాన్‌కు పంపడాన్ని బీసీసీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన సమస్య ఇంకా అలాగే ఉంది. టీం ఇండియాను పాకిస్థాన్‌కు పంపడాన్ని బీసీసీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో పాకిస్తాన్ కూడా హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించడం లేదు. దీనికి సంబంధించి నేడు పెద్ద నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. అయితే దీనికి ముందు పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది ఓ ట్వీట్‌తో పీసీబీకి మద్దతు తెలియజేశాడు. పాకిస్థాన్ వెళ్లేందుకు టీమిండియాకు భారత ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేస్తూ బీసీసీఐ ఐసీసీకి మెయిల్ రాసింది. ఈ విషయాన్ని ఐసీసీ పీసీబీకి తెలియజేసింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ప్రమాదంలో పడింది. %దీజజ×% హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలంటుంది. టీమ్ ఇండియా మ్యాచ్‌లను వేరే దేశంలో నిర్వహించాలనే చర్చ ఉంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇందుకు సిద్ధంగా లేదు. నివేదికల ప్రకారం.. ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యంపై ఈరోజు నిర్ణయం రావచ్చు. దీనికిముందు.. షాహిద్ అఫ్రిది %శ% లో ఒక పోస్ట్ చేసాడు.. అందులో అతడు.. రాజకీయాలను క్రీడలతో పెనవేయడం ద్వారా బీసీసీఐ అంతర్జాతీయ క్రికెట్‌ను ప్రమాదకర స్థితిలోకి నెట్టింది. హైబ్రిడ్ మోడల్‌కు వ్యతిరేకంగా %ూజదీ% వైఖరికి పూర్తిగా మద్దతు ఇవ్వండి.. ప్రత్యేకించి పాకిస్తాన్ (భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ) 26/11 తర్వాత ద్వైపాక్షిక వైట్-బాల్ సిరీస్‌తో సహా ఐదుసార్లు భారత్‌లో పర్యటించింది. %×జజ%, దాని బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సరైన నిర్ణయం తీసుకుని, నిష్పక్షపాతంగా ఉండాల్సిన సమయం వచ్చింది. నివేదికలను విశ్వసిస్తే.. హైబ్రిడ్ మోడల్‌కు %ూజదీ% అంగీకరించకపోతే.. ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను కోల్పోవాల్సివస్తుంది. ఇదే జరిగితే ఈ టోర్నీని దక్షిణాఫ్రికా లేదా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అంటే %ఖాజు%లో ఆడవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌కు భారీ నష్టం వాటిల్లుతుంది. ఈ టోర్నీ కోసం పాకిస్థాన్ కోట్లాది రూపాయలను వెచ్చించింది.

# ధోని, కోహ్లీల చెత్త రికార్డు జాబితాలో చేరిన రోహిత్ శర్మ

అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీల చెత్త రికార్డు జాబితాలో భారత కెప్టెన్ రోహిత్ శర్మ చేరాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో భాగంగా పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత అడిలైడ్‌లో టీమిండియా బ్యాట్స్‌మెన్‌లు ధీమాగా ఉన్నట్లు కనిపించారు. మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందనీ, రోహిత్ శర్మ పునరాగమనంతో జట్టు మంచి ప్రదర్శన కనబరుస్తుందని అందరూ భావించారు.. కానీ, అదేమీ జరగకుండా ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. రెండో టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ ఓటమితో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ పేరిట చెత్త రికార్డును నమోదుచేశాడు. భారత కెప్టెన్ల చెత్త రికార్డు జాబితాలో ఉన్న ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీలో రోహిత్ చేరాడు. అడిలైడ్ ఓవల్‌లో గులాబీ బంతితో ఆడిన మ్యాచ్‌లో భారత్ ఓటమి భారత కెప్టెన్‌గా రోహిత్‌కి వరుసగా నాలుగో టెస్టు ఓటమి. మూడు రోజులలో ఆస్ట్రేలియాతో జరిగిన పింక్-బాల్ టెస్ట్‌లో ఓడిపోవడానికి ముందు 2024 అక్టోబర్-నవంబర్‌లో న్యూజిలాండ్‌పై రోహిత్ కెప్టెన్సీలో భారత్ మూడు బ్యాక్-టు-బ్యాక్ టెస్టులను కోల్పోయింది. వరుసగా నాలుగు టెస్టు మ్యాచ్‌ల్లో ఓడిన ఆరో భారత కెప్టెన్‌గా రోహిత్ శర్మ చెత్త రికార్డు నమోదుచేశాడు. వరుసగా నాలుగు టెస్టుల్లో ఓడిన తొలి భారత కెప్టెన్ దత్తా గైక్వాడ్. అతని నాయకత్వంలో, 1959లో జూన్ 4 నుండి ఆగస్టు 24 వరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్‌తో భారత్ వరుసగా నాలుగు టెస్టులను కోల్పోయింది. %హీూఖ% పటౌడీ 1967-68 సీజన్‌లో గైక్వాడ్‌తో అవాంఛిత జాబితాలో చేరాడు. పటౌడీ కెప్టెన్సీలో భారత్ ఆరు వరుస టెస్టుల్లో ఓటములను చవిచూసింది. సచిన్ టెండూల్కర్ 1999-2000 సీజన్‌లో భారత కెప్టెన్‌గా వరుసగా ఐదు టెస్టుల్లో టీమ్ ఓడిపోయింది. %మీూ% ధోని కెప్టెన్సీలో భారత్ రెండుసార్లు వరుసగా నాలుగు టెస్టుల్లో ఓడిపోయింది. టెస్టుల్లో భారత్‌కు అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచిన విరాట్ కోహ్లి 2020-21 సీజన్‌లో భారత కెప్టెన్‌గా నాలుగు



# భారత్‌కు టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం

## పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయిన టీమిండియా

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన రెండో టెస్టులో భారత జట్టు ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. టీమిండియాను ఆతిథ్య ఆస్ట్రేలియా ఏకంగా పది వికెట్ల తేడాతో ఓడించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఇక ఈ ఓటమితో ఐసీసీ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి వెళ్లేందుకు భారత జట్టు సమీకరణాలు మరింత సంక్లిష్టంగా మారాయి. ప్రస్తుతం భారత్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. ఆసీస్ మూడో స్థానం నుంచి మొదటి స్థానానికి ఎగబాకింది. కాగా, ఈ బీజీటీ సిరీస్‌లోని మిగతా మూడు మ్యాచుల్లో ఒక్క మ్యాచ్ ఓడినా టీమిండియా ఫైనల్ బెర్త్‌కి దారి దాదాపు మూసుకుపోయినట్లే. సో.. భారత్ ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఓటమి లేకుండా ఈ సిరీస్‌ను ముగించాల్సి ఉంటుంది. ఇక ఈ మూడు మ్యాచుల్లో టీమిండియా విజయం సాధిస్తే.. ఇతర జట్ల సమీకరణాలపై ఆధారపడకుండా నేరుగా ఫైనల్‌కి దూసుకెళ్తుంది. ఒకవేళ రెండు మ్యాచులు గెలిచి, ఒకటి డ్రా అయినా కూడా భారత్ ఫైనల్‌కి వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. కానీ, ప్రస్తుతం దక్షిణాఫ్రికా, శ్రీలంక మధ్య జరుగుతున్న రెండో టెస్టు ఫలితంపై ఇది ఆధారపడి ఉంటుంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంకను సౌతాఫ్రికా ఓడించాల్సి ఉంటుంది. ఒకవేళ భారత్ బీజీటీలో ఒక్క మ్యాచ్ ఓడినా.. ఫైనల్ బెర్త్ కోసం దక్షిణాఫ్రికా వర్సెస్ శ్రీలంక, ఆస్ట్రేలియా వర్సెస్ శ్రీలంక సిరీస్‌ల సమీకరణాలపై ఆధారపడాల్సి ఉంటుంది. అందుకే పింక్‌బాల్ టెస్టులో ఓటమి తర్వాత మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ భారత ఆటగాళ్లను ఉద్దేశించి కీలక సూచనలు చేశాడు. ఆటగాళ్లు హొటల్ రూమ్స్‌లో సమయం వృధా చేయకుండా ఈ రెండు రోజులను (మూడు రోజుల్లోనే రెండో టెస్టు ముగిసిన విషయాన్ని ప్రస్తావిస్తూ..) ప్రాక్టీస్ కోసం వినియోగించుకోవాలని కోరాడు. అప్పుడే మూడో టెస్టులో భారత జట్టు పుంజుకోగలదని లిటిల్ మాస్టర్ అభిప్రాయపడ్డాడు. కాగా, మూడో టెస్టు ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది.




# గాయం విషయంలో రోహిత్ శర్మ, షమి మధ్య తీవ్ర వాగ్వాదం!




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ షమి మధ్య గొడవ జరిగినట్లు తాజాగా వార్తలు వస్తున్నాయి. న్యూజిలాండ్ తో జరిగిన తొలి టెస్టు సమయంలో బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడెమీలో ఉన్న షమిని రోహిత్ కలిశాడని, ఆ సమయంలో ఇద్దరూ మాటామాటా అనుకున్నట్లు ఆ రిపోర్టు తెలిపింది. రోహిత్ శర్మ, షమి మధ్య సంబంధాలు అంత బాగా లేవని దైనిక్ జాగరన్ రిపోర్టు ఒకటి వెల్లడించింది. న్యూజిలాండ్ తో బెంగళూరులో తొలి టెస్టు ప్రారంభానికి ముందు ఎన్సీఏలో ఉన్న షమిని రోహిత్ కలిశాడు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. షమి పూర్తి ఫిట్ గా లేదని, అతని మోకాలిలో వాపు ఉన్నట్లు చెప్పాడు. దీంతో షమికి కొత్త గాయం అయినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి. దీనిపై షమి అసంతృప్తి వ్యక్తం చేశాడు. బెంగళూరు టెస్టులో టీమిండియా ఓడిన తర్వాత మరోసారి షమిని రోహిత్ కలిసిన సందర్భంలో ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగినట్లు దైనిక్ జాగరన్ రిపోర్టు తెలిపింది. "షమి ఎన్సీఏలో ఉన్నప్పుడు రోహిత్ ను కలిశాడు. అయితే తన గాయం పరిస్థితి, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్ కు అందుబాటులో ఉండటంపై మీడియాకు రోహిత్ ఇచ్చిన సమాచారంపై అసంతృప్తిగా ఉన్న షమి అతనితో వాగ్వాదానికి దిగాడు" అని ఎన్సీఏ వర్గాలు వెల్లడించినట్లు ఆ రిపోర్టు తెలిపింది. ఇక తాజాగా ఆస్ట్రేలియా చేతుల్లో రెండో టెస్టులో పది వికెట్లతో ఓడిన తర్వాత కూడా మరోసారి షమిపై రోహిత్ శర్మ స్పందించాడు. "అతని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. ఎందుకంటే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడే సమయంలో షమి మోకాలిలో వాపు కనిపించింది. దీంతో అతడు టెస్టు మ్యాచ్ సంసిద్ధతకు దెబ్బ తగిలింది. మేము చాలా జాగ్రత్తగా ఉండాలనుకుంటున్నాం.అతన్ని తొందరపడి ఇక్కడికి తీసుకురావాలని అనుకోవడం లేదు. చాలా కాలం కావడంతో అతని విషయంలో 100 శాతం కంటే ఎక్కువ కచ్చితత్వం కోసం చూస్తున్నాం. అతనిపై ఒత్తిడి పెంచాలని భావించడం లేదు. కొందరు ప్రొఫెషనల్స్ అతని పరిస్థితిని గమనిస్తున్నారు. ప్రతి మ్యాచ్ చూస్తున్నారు. అతనికి ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి" అని రోహిత్ స్పష్టం చేశాడు. మహ్మద్ షమి తిరిగి వచ్చేది ఎప్పుడన్నదానిపై స్పష్టత లేదు. అతడు ఆస్ట్రేలియాకు వెళ్లడానికి అంతా సిద్ధంగా ఉన్నా ఇప్పటికీ బెంగాల్ తరఫున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడుతూనే ఉన్నాడు. నేషనల్ క్రికెట్ అకాడెమీ నుంచి పూర్తి క్లియరెన్స్ లభించిన తర్వాతే షమికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఆ లెక్కన మూడో టెస్టుకైతే షమి అందుబాటులో ఉండడు. మెల్‌బోర్న్ లో డిసెంబర్ 26 నుంచి ప్రారంభమయ్యే బాక్సింగ్ డే టెస్టుకు మాత్రం షమి తిరిగి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# డబ్ల్యూటీసీ టేబుల్లో టాప్‌లోకి సౌతాఫ్రికా

## శ్రీలంకను క్లీన్‌స్వీప్ చేసిన సౌతాఫ్రికా



వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల టేబుల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. శ్రీలంకను రెండు టెస్టుల సిరీస్ లో 2-0తో చిత్తు చేసిన సౌతాఫ్రికా ఒకేసారి టాప్ లోకి దూసుకెళ్లింది. ఇప్పటి వరకూ ఆ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టింది. ఈ సిరీస్ విజయంతో సౌతాఫ్రికా మరొక్క టెస్టులో గెలిస్తే చాలు డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుతుంది. ఆస్ట్రేలియా చేతుల్లో టీమిండియా రెండో టెస్టులో ఓటమి.. ఇటు శ్రీలంకపై సౌతాఫ్రికా క్లీన్ స్వీప్ తో డబ్ల్యూటీసీ పాయింట్ల టేబుల్ మారిపోయింది. తొలి స్థానంలోకి వెళ్లిన సౌతాఫ్రికా.. ఇప్పుడు పాకిస్థాన్ తో జరగబోయే రెండు టెస్టుల్లో ఒకదాంట్లో గెలిచినా ఫైనల్ వెళ్తుంది. డిసెంబర్ 26 నుంచి సౌతాఫ్రికా, పాకిస్థాన్ రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. సఫారీలు ఫస్ట్ ప్లేస్ లోకి వెళ్లడంతో ఆస్ట్రేలియా రెండు, టీమిండియా మూడో స్థానంలోకి పడిపోయాయి. ఈ సిరీస్ ఓటమితో శ్రీలంక మాత్రం ఫైనల్ రేసు నుంచి దాదాపు తప్పుకున్నట్లయింది. సౌతాఫ్రికా ఈ డబ్ల్యూటీసీ సైకిల్లో 10 టెస్టులు ఆడి ఆరు గెలిచి, మూడు ఓడిపోయింది. ఒకటి డ్రా అయింది. 76 పాయింట్లు, 63.33 పర్సెంటేజ్ తో టాప్ లో ఉంది. ఇక ఆస్ట్రేలియా టీమ్ 14 మ్యాచ్ లు ఆడి 9 గెలిచింది. మరో నాలిగింట్లో ఓడగా.. ఒకటి డ్రా అయింది. 102 పాయింట్లు, 60.71 పర్సెంటేజ్ తో రెండో స్థానంలో ఉంది. టీమిండియా విషయానికి వస్తే 16 టెస్టుల్లో 9 గెలిచి, ఆరు ఓడింది. ఒకటి డ్రా అయింది. 110 పాయింట్లు, 57.29 పర్సెంటేజ్ తో మూడో స్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీలంక, ఇంగ్లండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, వెస్టిండీస్ ఉన్నాయి.




# అలాంటి ప్రేమ మరొకటి లేదు

# వైరల్‌గా సమంత పోస్ట్

స్టార్ నటి సమంత తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య కొత్త బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. మరోనటి శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేశారు. వీరి వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పెడుతున్న పోస్ట్‌లు ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారాయి. నాలుగు రోజుల క్రితం అమ్మాయి, అబ్బాయి కుస్తీ పోటీలకు సంబంధించిన వీడియో షేర్ చేసిన సమంత.. తాజాగా తన పెంపుడు శునకం సాషాతో ఉన్న ఫొటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకుంది. ఈ ఫొటోకు 'సాషా ప్రేమ లాంటి ప్రేమ మరొకటి లేదు' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.






# ది గర్ల్‌ఫ్రెండ్ టీజర్ రిలీజ్

యానిమల్, పుష్ప 2 ది రూల్ సినిమాలతో వరుస బ్లాక్ బస్టర్‌లు అందుకుంది నేషనల్? క్రష్? రష్మిక మందన్నా. అయితే ఈ సినిమాలు ఇచ్చిన జోష్‌తో ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ చేస్తుంది ఈ భామ. రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. నయనం నయనం కలిసే తరుణం.. ఎదనం పరుగై పెరిగే వేగం. నా కదిలే మనసుని అడిగా సాయం. ఇక మీదట నువ్వే దానికి గమ్యం అంటూ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది. స్టోరీ ఏం రివీల్ చేయకుండా టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. ఇందులో రష్మిక బాయ్ ?ఫ్రెండ్‌గా దీక్షిత్ శెట్టి నటించబోతున్నాడు. గీత ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు.




# తగ్గిన పుష్ప-2 టికెట్ ధరలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'పుష్ప2: ది రూల్'. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం అని తేడా లేకుండా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ సునామీ సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం 3 రోజుల్లో ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా టికెట్ రేట్లకు సంబంధించి మూవీ ప్రేక్షకుల నుంచి నెగిటివ్ వచ్చిన విషయం తెలిసిందే. బెనిఫిట్ షో టికెట్‌నే రూ.1250గా పెట్టిన చిత్రబృందం విడుదలైన తర్వాత టికెట్ రేట్లను సింగిల్ స్క్రీన్‌లో రూ.350గా.. మల్టీప్లెక్స్‌లో రూ.550గా పెట్టింది. దీంతో సాధారణ ప్రేక్షకులు ఈ సినిమాకు చాలా దూరమయ్యారు. ముఖ్యంగా ఒక ఫ్యామిలీ నుంచి నలుగురు ఈ సినిమాకి వెళ్లాలి అంటే సింగిల్ స్క్రీన్‌లో రూ.1380 అవ్వనుండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.2120లు కానుంది. దీంతో టికెట్ ధరలు మూవీపై చాలా ఎఫెక్ట్ పడ్డాయి. సోషల్ మీడియాలో అయితే టికెట్ ధరలపై సెటైర్లు , ట్రోలింగ్ ఓ రేంజ్‌లో జరిగింది. ఈ నేపథ్యంలో పుష్ప నిర్మాతలు దిగొచ్చారు. సోమవారం నుంచి ఈ సినిమా టికెట్ ధరలు తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఇక తగ్గిన ధరల బట్టి చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్‌లో రూ.200 ఉండగా.. మల్టీప్లెక్స్‌లో రూ.350గా ఉంది. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబరపడుతున్నారు. ఇప్పటి వరకు టికెట్ ధరలు చూసి భయపడ్డ ప్రేక్షకులు ఇకపై థియేటర్‌కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



# నా ఫిట్‌నెస్‌కు కారణం అదే...!

'గడిచిన జీవితం అంతా చదువు, ఆటలతోనే సరిపోయింది. నిజానికి నా లైఫ్‌లో సరదాలు తక్కువే. చిన్నప్పట్నుంచీ క్రమశిక్షణతోనే పెరిగాను. నాన్న సోల్జర్ కావడంతో ఇల్లాంతా ఆర్మీ వాతావరణమే ఉండేది.' అంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి ఆమె మాట్లాడింది. 'నాన్నకు ఆరోగ్యంపై శ్రద్ధ ఎక్కువ. అందుకే చిన్నప్పట్నుంచీ నన్ను స్పోర్ట్స్ వైపు నడిపించారు. నేను స్విమ్మింగ్, బ్యాడ్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌ని. నా ఫిజిక్ ఫిట్‌గా ఉండటానికి కారణం అదే. నాన్న ద్వారా అబ్బిన ప్రపంచజ్ఞానం నన్ను మిస్ ఇండియాగా నిలబెట్టింది. హీరోయిన్ అవుతానని మాత్రం అస్సలు అనుకోలేదు. ఓ విధంగా ఇదంతా మా నాన్న ఆశీర్వాదం' అంటూ ఆనందం వెలిబుచ్చింది మీనాక్షి చౌదరి. వెంకటేశ్‌కి జోడీగా ఆమె నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం తెలిసిందే.



# జానీ మాస్టర్‌కు బిగ్ షాక్

## డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నుంచి శాశ్వతంగా తొలగింపు?

లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయటకు వచ్చిన ప్రముఖ టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బిగ్ షాక్ తగిలింది. జానీను డ్యాన్సర్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నుంచి శాశ్వతంగా తొలగించినట్లు తెలుస్తుంది. తన మీద లైంగిక వేధింపుల ఆరోపణలు రానంతవరకు డ్యాన్సర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్ కొనసాగుతూ వచ్చాడు. ఎప్పుడైతే అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌ని లైంగికంగా వేధించాడనే ఆరోపణలు వచ్చాయో అప్పుడే ఆ పదవి నుంచి తొలగించాలని అసోసియేషన్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తాజాగా ఆదివారం అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా.. జోసెఫ్ ప్రకాశ్ విజయం సాధించారు. భారీ మెజారిటీతో విజయం సాధించిన ప్రకాష్ డ్యాన్సర్స్ అసోసియేషన్ కు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఇది అయిదోసారి. ఇక కొత్త పాలక వర్గం ఎన్నుకున్న అనంతరం జానీని ఈ అసోసియేషన్‌ను తొలగించరాని తెలుస్తుంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written